# పరంధామయ్య పరాకు, పార్వతమ్మ చిరాకు

కె. జానకీరాణి



పిలవద్దని ఇది ఎన్నోసారి మీకు చెప్పడం!" పార్వతమ్మ కంఠంలో చికాకు ధ్వనించింది.

"ఎన్నోసారో జ్ఞాపకం ఉంటే అలా ఎందుకు పిలుస్తానే— పర్వతం, పర్వతం. . ."

"ఏమిటీ?" మీద పడబోయింది.

"అదే...అదేనే, పార్వతీ, పార్వతీ అనే పిలిచేవాడిని."

"ఇన్నేళ్ళు వచ్చినా, ఒక కొడుక్కూ ఇద్దరు కూతుళ్ళకూ తండ్రి అయినా..."

"మన కెంతమంది పిల్లలో మాటి మాటికీ గుర్తు చేయక్కర లేదులేవే! ఇంతకీ నన్ను ఎందుకు పిలిచావంటావు?" గుర్తు తెచ్చుకోవడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ అన్నాడు.

"నన్ను చంపుకు తినడానికి."

"కోప్పడకే, భార్యామణీ. ముసలివాణ్ణి అయిపోయాను. న్యాయవాదిగా కేసులే జ్ఞాపకం ఉంచుకోనా? లేక నిన్నే బుర్రలో పెట్టుకోనా? ఇంతకీ ఎందుకు పిలిచావంటావు!" తగ్గుస్వరంలో ప్రశ్నించారు.

"బాగుంది వరస. నా కేం తెలుస్తుంది! అవతల అన్నం వార్పుకి వచ్చింది. స్థిమితంగా ఆలోచించండి. మళ్ళీ వస్తాను." విసురుగా వంటింట్లో ప్రవేశించింది.

"ఒసేవ్, సరూ! ఎక్కడికే ఆ పరుగు? ఏమిటే ఆ ఉత్తరం?"

ఉత్తరం పుచ్చుకుని రివ్వున పరుగెత్తుతున్న సరూ టక్కున ఆగిపోయింది. "పోస్టుఆఫీసుకి, నాన్నా. అక్క ఉత్తరం పోస్టు చేయమంటే వెళుతున్నాను."

కళ్ళజోడు సవరించుకుంటూ, "ఏదీ, ఇట్లాగ ఇయ్యి" అని సరూ వద్దనుండి ఉత్తరం తీసుకున్నారు. కవరు మీద ఉన్న అడ్రెసు మంద్రస్థాయిలో చదివారు. ముఖం కోపంగా మారిపోయింది.

"అయితే, సరాయి మగాడికి ఉత్తరాలు రాసేదాకా వచ్చిందన్న మాట రాధ వ్యవహారం! సారూ!" కోపంగా అరిచారు.

ముఖం ఎర్రబడింది.

"ఎందుకండీ పెద్ద పని ఉన్నట్టు పిలుస్తారు? వచ్చాక ఎందుకు పిలిచావంటావు అంటారు. ఇదేగా మీ వరస!"

"నేను చెప్పానా. ఆడపిల్లలకు కాలేజీ చదువులు వద్దే అని? విన్నావా? అసలు నా మాట లెక్క చేశావా అని?"

"ఇంతకీ ఏమయిందండీ?" ఆవిడ చిరాకు వదలలేదు.

"ఏదయితే అవకూడదో అదే అయింది. ఇది చూడు. ఎవడో కృష్ణారావుట. రాసింది ప్రేమలేఖ నీ కూతురు రాధ."



జలపుష్పాలు
ఫోటో— డి. ఎస్. షిర్కే ( కొల్హాపూర్ )

"ఆసి మీ మతిమరపు మంటగానూ! పదివేల రూపాయలు పెట్టి కూతురికి కిందటి నెలలోనే కదండీ పెండ్లి చేస్తే! అది వాళ్ళ ఆయనకి ఉత్తరం వ్రాసింది, దసరాపండక్కి రమ్మనమని."

"అదీ సంగతి. ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. అవునూ, అనూరాధకి పెండ్లి అయింది కదూ? మరిచిపోయా. ఊఁ ఇదిగోనే ఉత్తరం. పట్టుకెళ్ళి పోస్టు చేసిరా." ఆయన కోపం చప్పగా చల్లారిపోయింది.

"అవును కానీ— ఆఖరికి కూతురికి పెళ్ళి చేసిన సంగతికూడా మరిచిపోయారన్న మాట! ఇదిగో, తీసుకోండి బోర్నవిటా."

"ఆఁ ... ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఇందాక నిన్ను పిలుస్తు ఈ బోర్నవిటాకే. నేను చెప్పకుండా నీకు ఎల్లా తెలిసింది?"

"రోజు తాగే బోర్నవిటాకి రోజూ చెప్పాలా ఏమిటి? ఇంతకీ అసలు విషయం— రాధ పెండ్లి అయ్యాక దసరాయే మొదటి పండుగ. అల్లుణ్ణి పిలవరా ఏమిటి? ఇప్పటికే మీ దగ్గరినించి ఆహ్వానం రాలేదని అతను ఏమనుకుంటున్నాడో ఏమిటో?"

"అవును, పిలవాలి కదూ? రాస్తాను ఈ రోజే, పండక్కి రమ్మనమని."

"ఆ చేత్తోటే అబ్బాయి రఘుకి కూడా ఓ ఉత్తరం వ్రాయండి రమ్మనమని."

"రఘుకా? వాడి కెందుకు పనిలేక! ఇలా తెలుగు కాలెండరులో ఉన్న ప్రతి చిన్న పండక్కి వచ్చాడంటే, వాడు ఇంక లాయరు అయినట్లే."

"ఒక రోజు కాలేజీ మానేసినంత మాత్రాన లాయరు కాడా ఏమిటి? మీరు చదివి నా ప్రాణాలు తీస్తున్నారు. ఇంక వాడు చదివి వాడి పెళ్ళాం ప్రాణాలు తీయాలి కాబోలు. వాడి పేరు చెబితేనే మీరు అలా అంటారని తెలుసు నాకు. అందుకే రాధ చేత వాడికికూడా ఓ ఉత్తరం ఇంతకు ముందే వ్రాయించాను."

"అయితే, ముందుగానే జాగ్రత్తపడ్డావన్న మాట! రానీ, చదువు మానేసి ఎలా వస్తాడో చూస్తాను."

"చాల్లెండి మీ కబుర్లు. లేచి త్వరగా స్నానం చేసి మడి కట్టుకోండి, భోజనం చేద్దురుగాని."

* * *

"అమ్మా! అన్నయ్య వచ్చాడే!" అరుగు మీదనుంచి అరిచింది సరూ.

ఆ అరుపు విని పైన ఉన్న రాధ, కిందనున్న పార్వతమ్మ ఒక్క పరుగున వచ్చారు.

"ఏరా రఘూ, రెండు రోజుల ముందుగానే వచ్చావు? కాలేజీకి సెలవులు ఇచ్చారేమిటిరా?"

"రెండు రోజుల ముందేమిటి, పది రోజులు ముందుగా రమ్మన్నాడు నాన్న. చదువు పోతుందని పండగ రెండు రోజులు ఉందనగానే వచ్చా. అదేమిటే, అమ్మా, అంత ప్రేమగా రాశాడు నాన్న ఈ సారి?"

"అలాగ్రటా! చూశావే, రాధా, మీ నాన్న ఎంత చమత్కారులోనూ? వాడు ససేమిరా ఇక్కడికి రావడానికి వీల్లేదు. ఒక వేళ వచ్చాడో కాళ్ళు రెండూ విరగకొడతాననూ అని ఈ రోజుదాకా వాగుతూనే ఉన్నారు."

"ఆ మ్మాయ్! అయితే నాన్న రాగానే మనకి పెళ్ళి అన్న మాట! ఆ ఉత్తరం ఉందిగా ప్రూఫ్. అదేమిటి రాధ అలా డల్‌గా ఉంది? బావగారు ఇంకా రాలేదా?"

ఆ మాట వినగానే రాధ సిగ్గుతో ముఖం వంచుకుంది.

"అతనికీ ఉత్తరం రాయుడం జరిగింది. ఈపాటికి రావాలి. మరి ఎందుకు రాలేదో?"

"బిజీగా ఉండి ఉంటాడు. వస్తాడులే."

"లోపలికి రా, అన్నయ్యా. కాఫీ టిఫిన్ తీసుకుందువు గాని."

"రారా, రఘూ. మరిచిపోయాను. ఎప్పుడు తిన్నావో ఏమిటో?" లోపలికి అందరూ వెళ్ళిపోయారు.

* * *

రఘు స్నానం అన్నీ ముగించుకొని హాల్లో కూర్చుని పేపరు చదువుతున్నాడు.

"ఏరా అంతా! ఎప్పుడు దిగావ్ ఊళ్ళోకి?" లోపలికి అడుగు పెడుతూనే పరంధామయ్య పలకరించాడు రఘుని.

"పొద్దుటే వచ్చాను, నాన్నా."

" ఊఁ ... మన పరీక్ష లెప్పుడూ?"

ఆశ్చర్యం నటిస్తూ, "మనవా?" అన్నాడు.

"అదేనోయ్. తమరివి."

"హాఁ. . . అవా నాన్నా. అవి ఇప్పుడిప్పుడే కాదు, నాన్నా."

"అసలు నిన్నెవడు రమ్మన్నాడోయ్ చదువు మాని?"

"మీరే కదా, నాన్నా, పది రోజులు ముందుగా రమ్మన్నారు?"

"నేను అంటే ఈ పరంధామయ్య నిన్ను పది రోజులు ముందుగా రమ్మన్నానా! ఎవడు చెప్పాడోయ్?"

"వాళ్ళే, నాన్నా ఉత్తరం రాశారు. బావాలంటే చూపిస్తాను."

"ఉత్తరంకూడా రాశావా?" ఒకసారి గ్రెయిన్ని గిరవాటేసి పంపించారు. "అయితే, రాశావన్న మాట. రాసినట్టే గుర్తు."

"మీరు రాశారు, నాన్నా. కావాలంటే చూపిస్తాను."

"నాకు తెలుసు లేవోయ్ రాశాను. అల్లాగా, ఇంకా అమ్మాయిని తీసుకు రాలేదే?"

గతుక్కుమన్నాడు రఘు.

"అమ్మాయా! ఎవరు అమె? ఏమా కథ?"

"అదేనోయ్. నీ భార్య."

"బతేవాడివి, నాన్నా. నాకు అసలు పెండ్లే కాందే! పెళ్ళాం ఏమిటి? మీకు మతిమరుపు జాస్తి అయింది. కిందటి నెలలో పెండ్లి, అప్పుడు రాధకి."

"కిందటి నెలలో కాదోయ్. నిన్నే, మొన్నే. . ." నసిగారు.

అంతలోనే గుర్తు వచ్చి, "అదీ సంగతి, అర్థమయింది. నిన్న రాత్రి కల కాబోలు వస్తే" అన్నారు.

"బతేవాడివి, నాన్నా" అంటూ గట్టిగా నవ్వాడు.

"ఎప్పుడూ బతేవాడివి అంటున్నావు" అంటూ ఉడికించింది పార్వతమ్మ.

"అమ్మా, ఈ రోజు నాన్నకి పూర్తిగా మతి పోయింది. నాకు పెళ్ళి కాకుండానే పెళ్ళాం ఏదిరా అంటున్నారు?"


"ఏమండీ? ఏమిటీ దారుణం? కాస్త ఆ ఫైళ్ళను పక్కకు పెట్టి ఇంటి విషయాలు కొంచెం జ్ఞాపకం ఉంచుకుందురూ. రాధ పెళ్ళి అయినట్టే మరిచిపోయారు. పెండ్లి కాని రఘుని పెళ్ళాం ఏదిరా అని అడుగుతున్నారు. బాగుంది వరస. రేపు అల్లుడు వస్తే కూడా ఇలాగే ప్రవర్తిస్తారా ఏమిటి? ఒరేవ్, సరూ, ఓ కాగితం మీద నువ్వే ఇంటి విషయాలన్నీ రాసి ఇవ్వవే. మీ నాన్నచేత బట్టీ పట్టిస్తాను అప్పుడు గాని జ్ఞాపకశక్తి రాదు."

"ఊఁ! వాళ్ళే— ఇలా ప్రతి చిన్న విషయానికి బట్టీ పట్టాలంటే. . . అది సరేగాని, ఇంకా అల్లుడు రాలేదేమిటి?"

"ఓమ్మయ్యో! ఇన్నాళ్ళకి ఒక విషయం గుర్తుకొచ్చింది అసలు మీరు ఉత్తరం వ్రాశారా? లేదు. ఎందుకు రెండో పండుగ! మీకు అదికూడా గుర్తు ఉంటుందా?" విసురుగా లోపలికి వెళ్ళిపోయింది.

* * *

"అమ్మా! కిట్టుడు బావ వచ్చినట్టున్నాడు. రాధ గ్లైకి పారిపోయింది"




అంటూనే సరూ వీధిలోకి పరుగెత్తింది.

"ఏమిటీ, అల్లుడొచ్చాడా? ఒరేయ్, రఘూ! ఎక్కడున్నావురా? బావ వచ్చాడురా! వెళ్ళి లోపలికి ఆహ్వానించరా." కంగారు పడుతూ అంది. రఘు అప్పటికే అక్కడ ఉన్నాడు.

"శ్రీ శ్రీ శ్రీ కృష్ణారావుబావగారికి ఒహో పరాక్, బహు పరాక్. రండేయండి. అరె, రాధేది? ఎక్కడా కనిపించదే! బావగారికి స్వాగత వాక్యాలు పలకదే." చుట్టూ కలయచూస్తాడు.

"నువ్వు పలుకుతున్నావుగా! చాల్లేవోయ్." కుర్చీలో కూలబడుతూ అన్నాడు కృష్ణారావు.

"ఏం, నాయనా! పది రోజులు ముందుగా రమ్మనమని రాశారుగా మీ మామగారు? బొత్తిగా పండగ రోజునా రావడం! పేలు పడలేదా ఏం?" ఆవిడ చిరాకు ఏమయిందో తెలియదు. అది ఒక్క వరంధామయ్యగారికే పరిమితం.

"అసలు రాకపోదామనుకున్నా." ముఖం అంతా కందగడ్డలా ఉంది.

"ఏం, నాయనా?"

"ఇదిగో, ఈ ఉత్తరం చూడండి. మీకే తెలుస్తుంది." జేబులోంచి తీసి రఘు చేతికి ఇచ్చాడు.

ఉత్తరం విప్పి చూడగానే గతుక్కుమన్నాడు.

"గ్లైకి చదవరా, రఘూ." అంది గట్టిగా అంది.

"ఒరేయ్ ఉండు,

రాధ నిన్ను పది రోజులు ముందుగా రమ్మనమని వ్రాసిందట. పండగలు ఎక్కికి పోవు. అవి అలా వస్తూనే ఉంటాయి. వచ్చేవా రెండు కాళ్ళూ విరగ కొడతాను. నీ పనేదో నువ్వు చూడు.

ఇట్లు,
వరంధామయ్య."

"ఏమి టీ దారుణం? అల్లుడికి ఇట్లాగేనా ఉత్తరం వ్రాయడం! ఎవరికి ఇట్లా తిరుగుటపా ఒప్పినావు!"

"అమ్మా! నాన్న రెండు ఉత్తరాలు ఒకసారి రాశారా?"

"ఎవరన్నయ్యా, నేనేగా రెండూ పోస్టుచేస్తే?" సరూ చెంగున చెప్పేసింది

"ఓ! అసలు సంగతి తెలిసింది. ఇప్పుడు నాన్న నాకు రాసిన ఉత్తరం చదువుతాను వినండి. ఒరేవ్, సరూ, నా షెల్ఫులో నాన్న రాసిన ఉత్తరం ఉంది పట్రావే." రఘు మాట విని సరూ మెరుపులా వెళ్ళి పట్టుకొచ్చి ఇచ్చింది.

గొంతు సవరించుకుని చదవడం మొదలుపెట్టాడు.

"చిరంజీవికి,

ఆశీస్సులు. రాధ సీత పండుగకు పది రోజులు ముందుగా రమ్మని నీకు వ్రాసిందట. మా అందరి కోరిక, దాని కోరిక కాదనక, నీవు పది రోజులు ముందుగానే రావలెను.

ఇట్లు,
వరంధామయ్య"

"అసలు జరిగింది ఏమిటంటే - బావ అడ్రసు వ్రాసిన కవర్లో నా ఉత్తరం, నా అడ్రసు కవర్లో బావ ఉత్తరం పెట్టారు."

దానతోపాటు అందరూ నవ్వేశారు

"మామగారి పేరుకు సంగతి నాకు తెలియదేమిటి? అందుకే కదా అనేం పెట్టించుకోకుండా వస్తే?" కృష్ణారావు చుట్టూ చూసి, "ఇంతకీ మామగారేరి" అన్నాడు.

"నాన్న బజారుకి వెళ్ళాడు. కాని, రాధ పైన ఉంది వెళ్ళండి, బావగారూ." రఘు అన్నాడు.

"ఒరేవ్, సరూ! మీ నాన్న బజారుకి వెళ్ళినప్పుడు నేను ఇచ్చిన లిస్టు కాగితం జేబులో పెట్టావా?"

"నాన్న చూస్తుండగానే పెట్టా నమ్మా."

"ఒరేయ్, రఘూ! నువ్వెక్కడికిరా వెళుతున్నావు?" అంది బయటికి వెళుతున్న రఘు నుద్దేశించి పార్వతమ్మ.

"ఇప్పుడే వస్తానమ్మా, ఓ ఫ్రెండ్‌ని కలిసి."

"నువ్వు ఎప్పుడొచ్చినా ఫరవాలేదు లేవోయ్. మీ నాన్న బజారులో ఎక్కడ పడితే అక్కడే కూర్చుంటారు. అల్లుడొచ్చాడని చెప్పి ఇంటికి పంపు."

"నాన్నవేగా? క్షణంలో ఇంటికి తోలు తాను. సరేనా?" అంటూ వెళ్ళిపోయాడు.

* * *

స్నానం, భోజనం అన్నీ ముగించుకుని కృష్ణారావు పేపరు చదువుతూ హాల్లో సోఫాలో కూర్చున్నాడు.

"చక్కగా ఆ కుర్చీలో కూర్చుని ఎప్పుడో చూసినట్టుందే!" అని కృష్ణారావు నవ్వుకుంటూ, వచ్చిన వరంధామయ్యగారు

"రావోయ్.

నమస్కారం"

"అల్లుడు. నువ్వు కృష్ణ..."

నిన్ను ఎక్కడో చూసినట్లుంది. ఎక్కడ చూశానంటావు?"

"ఈ ఇంట్లో ఇక్కడే కదండీ మీరు నన్ను చూస్త?"

"ఆఁ అదీ. అలా చెప్పు. ఇక్కడే నిన్ను చూస్త. అవునూ, ఇక్కడ నిన్నెందుకు చూశానంటావు?"

"నా పెళ్లి ఇక్కడే కదండీ అవుత!"

"అదీ. ఇప్పు దర్థమైంది. పెళ్లిలో కదూ నిన్ను చూస్త? అవునూ— నీ పెళ్లి మా ఇంట్లో ఎందుకైంది?"

"భలేవారండీ. నేను మీ అల్లుణ్ణి కదూ? మీ అమ్మాయినే కదండీ నాకు ఇచ్చి పెళ్ళి చేస్త!"

"అదీ అసలు సంగతి. నువ్వు మా అల్లుడివి కదూ? అవునూ, ఇంతకీ నువ్వు మా పెద్దమ్మాయి మొగుడివా, చిన్నమ్మాయి మొగుడివా?"

"మంచివారే! మీ చిన్నమ్మాయికి ఇంకా పెళ్లి కాలేదు కదండీ. నేను మీ పెద్దమ్మాయి అయిన రాధకే మొగుణ్ణి."

"అదీ అలా చెప్పు. ఇంతకీ అమ్మాయిని తీసుకొచ్చావా?"

కృష్ణా రావు విరగబడి నవ్వాడు.

ఇంతలో పార్వతమ్మ వచ్చి, "మన అమ్మాయి మన ఇంట్లో ఉండగా అబ్బాయిని తీసుకొచ్చావా అని అడుగుతా రేమిటి? ఇంక మాట్లాడింది చాలుగాని— ఇంతకీ నేను తెమ్మన్నవి తెచ్చారా?"

"తేకపోవడమేమిటి? నిక్షేపంగా తెచ్చాను. అదిగో ఆ కుర్రాడు ఆ గదిలో పెట్టాడు, చూసుకో."

గదిలోకి వెళ్ళి చూసి వచ్చిన పార్వతమ్మ విశ్వేశ్వరాలయి హాల్లోకి వచ్చి "అల్లుడికీ, అమ్మాయికీ బట్టలు తెమ్మంటే పప్పులు, ఉప్పులు ఎవరు పట్టుకు రమ్మన్నారండీ మిమ్మల్ని"అంది.

"ఎవరా? ఈ పరంధామయ్య భార్యామణి అయిన పార్వతే."

"పత్తి పరంధామయ్య కాదు. పరాకు-పరంధామయ్య అనండి" అంటూ సరి దిద్దింది.

"ఇంతకీ సరూ మీ జేబులో లిస్టు రాసిన కాగితం పెట్టానంది. అదికూడా చూడటం మరిచిపోయారన్న మాట."

"ఆఁ. . . ఇప్పుడు గుర్తుకొచ్చింది. జేబులో చెయ్యి పెట్టినట్లే గుర్తు, కాని, ఏమైనా డబ్బులు కోసం పెట్టిం దేమో అనుకుని ఊరుకుని ఇంక జేబు దాకా పోలేదు."

"మీకు ఇంక ఈ రోగం పోదు. ఇప్పుడేనా ఆ బట్టలషాపుకి ఫోన్ చేసి బట్టలు ఇంటికి తెప్పించండి."

"ఆ మాటే మరిచిపోయాను. మళ్లీ వెళ్లాలేమో అనుకుంటున్నాను. మనకి ఫోన్ ఉంది కదూ?" అంటూ బల్ల మీదనున్న ఫోన్ దగ్గరికి వెళ్ళారు.

"నంబర్ ప్లీజ్!" అవతలి నించి ఎక్స్చేంజ్ వాడి కంఠం వినిపించింది.

"ఆఁ నంబరా? 113 ఇవ్వండి."

"ఎంగేజ్డ్ ప్లీజ్!"

"అస్తమానం ఎంగేజ్డ్!" అంటూ తిట్టుకుంటూ పెట్టేశారు.

"వాణ్ణి తిడతారు ఎందుకు? మీరు అడిగింది మన నంబరే."

"ఆ సంగతి తెలుసు లేవోయ్. పెద్ద నువ్వూ చెప్పడమే" అంటూ ఇంకో నంబరుకి ఫోన్ చేశారు పరంధామయ్య గారు.

"గంటయ్యగారి షాపేనండీ. నేనూ పరంధామయ్యని మాట్లాడుతున్నాను. పండక్కి అల్లుడూనూ, కూతురూనూ వచ్చారు. అల్లుడి కో మాంచి పట్టుచీర, అమ్మాయి కో మాంచి పాంట్. . ."

"అబ్బ, మీతో వేగలేక చస్తున్నా. అల్లుడికి పట్టుచీర ఏమిటండీ?" మొత్తు కుంది తల పార్వతమ్మ.

ఫోను పెట్టేశారు పరంధామయ్య.

"అబ్బబ్బ. . . ఫోన్‌లో మాట్లాడు తుంటే ఊరికే గొడవ. అది బట్టల షాపు కాదట. ఫాన్సీ స్టోర్సుట."

"అసలు మిమ్మల్ని ఫోను చెయ్యమనడ మేమిటి? నాకు లేదు బుద్ధి!"

"అమ్మా! ఊరంతా గాలించా! నాన్న ఎక్కడా కనిపించలే" అంటూ గుమ్మంలోంచే వస్తున్న రఘుని చూసి—

"అదిగో, రఘు వస్తున్నాడు. ఒరేయ్, రఘూ, కాస్త ఆ బట్టలషాపుకు ఫోన్ చేసి బట్టలు తెప్పించు, నాయనా... పుల్లయ్య వేమవరం వెళ్లినట్లు చేసు కొచ్చారు ఈయన బజారుకి వెళ్లి" అంది.

ఆ పని రఘు అందుకున్నాడు.

"మీరు లేచి కాళ్లూ, చేతులూ కడుక్కుని పట్టుపంచె కట్టుకోండి, భోజనానికి" పార్వతమ్మ వంట ఇంట్లోకి వెళ్లింది. పరంధామయ్యగారు వెంటనే అన్నీ ముగించుకుని పట్టు పంచెతో సహా వంట ఇంట్లోకి హాజరయ్యారు.

"ఏమిటి ఈ వేళ వంటకాలు" అంటూ పీటమీద కూర్చోబోయారు.

"తరవాత చెపుతాను. చదవే స్నాంటే ఉన్న మతి పోతుందని అల్లుడి గారిని పిలవకుండానే వచ్చేశా రేమిటి భోజనానికి?"

"మరిచిపోయాను. అల్లుడు ఉన్నాడు కదూ— శ్రమమే పోయి తీసుకు వస్తా" అంటూ లేచారు.

"అల్లుడూ, భోజనాలయ్యాయి. వంటలకి లే, నాయనా." పగలబడి నవ్వారు రఘు, కృష్ణారావు.

కారణం తెలియని పరంధామయ్య గారు విలబడిపోయి అనుకున్నారు లోపల—

'నిక్కకు పూర్తిగా మతులు పోయాయి లేకపోతే భోజనానికి రమ్మంటే ఆ నవ్వులేమిటి?' అని.

ఇరువురూ లేచారు భోజనానికి.

పరంధామయ్యగారికి కుడి పక్కగా కృష్ణారావు, రాధ, ఎడమ పక్కగా రఘు, సరూలు కూర్చున్నారు భోజనానికి. భోజనం అవుతుండగా చటుక్కున పరంధామయ్యగారికి ఏదో గుర్తుకి వచ్చింది.

"చూడు అల్లుడూ. . ." అంటూ మొదలుపెట్టి రఘు కూర్చున్న వైపు తిరిగారు.

"అల్లుడైతే ఇటు కాదు, అటు. పుత్రరత్నమైతే ఇటు"

ఆయన అటు పక్కకి తిరిగి మళ్లీ మొదలు పెట్టారు.

"ఇప్పుడు మీ కంపెనీకి లాభాలు బాగా వస్తున్నాయా, నాయనా?"

"నేను లెక్చరర్‌ని కదండీ! కంపెనీలు, లాభాలు అంటారేమిటి?"

"అవును. నువ్వు ఎమ్. ఎ. కదూ పాసవుత?"

దానితో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు కృష్ణారావు.

"దానికేం లే. నా మందమతి ఎప్పుడూ ఉండేదే కాని. . . నువ్వు సిగ్గు లేకుండా అన్నీ అడిగి వేయించుకుని మరీ తిను, నాయనా."

"మీరు కాస్త మాట్లాడకుండా భోజనం చేస్తారా?" పార్వతమ్మ కళ్ళు ఎర్రజేసింది.

కృష్ణారావు నిజంగా సిగ్గు పడి పోయాడు.

కేట్టుడు బావని చూసిన రాధ మరీ సిగ్గు పడింది.


"ఇంక ఈ వేళకి ఎలాగా మాట్లాడను లేవే, భోజనం చేసి కోర్టుకి వెళ్లి మళ్లీ సాయంత్రం దాకా రాను." ఢంకా బజాయించి చెప్పారు.

"ఈ వేళ కోర్టుకి సెలవు నాన్నా." రఘు పార్వతమ్మ నోరు విప్పకముందే గుర్తు చేశాడు.

పార్వతమ్మ ముఖం చిరాకుతో చిటచిటలాడుతూంది. పరంధామయ్య గారు ఇంకా పరాగ్గానే ఉన్నారు.

"అత్తగారూ, మీరు కొంచెం చిరాకు తగ్గించుకొంటే, మామగారి పరాకు తగ్గు తుందేమో చూశారా" అని అల్లుడుగారు అనేసరికి సిగ్గు పడడం అత్తగారి వంతుకు వచ్చింది.

పండగ మటుకు పరంధామయ్యగారి పరాకును, పార్వతమ్మగారి చిరాకును తప్పించ కోలేకపోయింది. ★



కన్యకాపరమేశ్వరీ ఆలయం (పెనుగొండ)   ఫొటో— డి. బాలకృష్ణ